# నాతిచరామి



## ఏనుగు కిశోర్ బాబు

ఇరవై ఏడో నంబర్. చాలా టైం పడుతుందన్న మాట అనుకుంటూ సోఫాలో ఓ ప్రక్కగా కూలబడుతూ టోకెన్‌ను జేబులో వేసుకున్నాను.

గుండెల నిండుగా గాలి పీల్చుకుంటూ చుట్టూ చూశాను. జనంతో హాలంతా నిండిపోయి వుంది. ''ఇంత మందికి రోగాలా?'' అని అనుకుంటూ జేబులో నుంచి సిగరెట్ ప్యాకెట్ తీశాను. ''ఎవరి కేం రోగాలో...'' ఆలోచించుకుంటూ సిగరెట్ అంటించాను.

తన్మయంగా వో గుక్కెడు పొగలాగి వదిలానో లేదో ప్రత్యక్షమైంది నర్స్ పిల్ల. ''సర్! ఇక్కడ కాదు అలా లాన్ లోకి వెళ్ళి...'' అందంగా నవ్వుతూ చెప్పింది.

అలా నవ్వుతున్నప్పుడు పళ్ళపై బోనస్‌గా వచ్చిన పై పన్ను తళుక్కున మెరుస్తూ వుంటే ఆమె అందం మరింతై మత్తుగా అన్పించింది. కలువ బాల రెమ్మలు బోశి విచ్చుకున్న ఆమె పెదాలు తీయగా పిలుస్తున్నట్లనిపించాయి.

''ఓ... సారీ!'' అంటూ సోఫాలో నుంచి లేస్తుంటే, ఆమె ముందుకు కదిలింది.

''నర్స్...'' పెద్దగానే పిలిచాను. వెనుకకు తిరగగానే దగ్గరకు రమ్మని సైగ చేశాను. ఆమె దగ్గిరకు రాగానే ''మీరు నవ్వుతుంటే భలే అందంగా వున్నారు. రియల్లీ స్మైల్ మేక్స్ యూ బ్యూటిఫుల్...'' ఆమె ముఖంలోకే చూస్తూ అన్నాను.

సిగ్గుతో అదోరకమైన ఆనందంతో మరింతైన అందంతో ''థ్యాంక్స్...'' అంటూ ముసిముసిగా నవ్వుకుంటూ తల వంచుకుంది నర్స్.

అంతలో డాక్టర్ గారి కాలింగ్ బజర్ మ్రోగడంతో, ''ఆ నెంబర్ థర్టీన్ — పదమూడు— లోనికి వెళ్ళాలి...'' అంటూ డ్యూటీలో మునిగిపోయింది నర్స్.

మెల్లగా లాన్‌లోకి వచ్చి, చెట్ల మధ్య కూర్చుని, నియాన్ లైట్ వంక చూస్తూ, తాపీగా పొగ వదలసాగాను. నియాన్ లైట్ స్థానంలో నర్స్ ముఖం నవ్వుతూ కన్పించసాగింది. అలా కొన్ని నిముషాలు వెన్నెలగా మారాయి.

''షిట్!'' చురుక్కున అంటుకున్న సిగరెట్ ముక్క అవతల పారేసి, మరో సిగరెట్ తీసి వెలిగించాను. మరింత తాపీగా పొగ త్రాగుతూ ఆలోచించసాగాను.

నేను తలుచుకుంటే ఈ నర్స్‌ను ఈజీగా ట్రేప్‌చేయగలను. టాకింగ్‌లోకి దించగలను. లైకింగ్ వరకూ తేగలను. లవ్వింగ్ వరకు పొడిగించగలను. లవ్వింగ్ నుంచి డేటింగ్ వరకు, డేటింగ్ నుంచి కాటింగ్ వరకూ ట్రాకింగ్ చేయగలను. అదేమంత కష్టమైన విషయం కాదు నాకు. పైగా అటువంటి విషయాలు కొత్త కూడా కాదు నాకు. ఇదంతా కొట్టిన పిండే! దంచినవ్వూకే! కాని ప్రస్తుతం నేనున్న పరిస్థితి మాత్రం అది కాదు. నేనే కాదు, నా స్థానంలో సాక్షాత్తు మన్మథుల వారే వున్నా, నాలానే నిరుత్సాహంగా, నిస్తేజంగా వుండిపోతాడు. అది అక్షరాల నిజం.

దృష్టి నియాన్‌లైట్ మీదకు మళ్ళింది. అందమైన ఆడదాని చుట్టూ మగపురుగులు తిరిగినట్లు, ఆ వెలుగు చుట్టూ ఎన్ని పురుగులో!'' అవును, ఈ పురుగులకు వెలుగంటే ఎందుకు ఇంత ఇష్టం! దాని చుట్టూ తిరగడం ఎందుకు? రెక్కలు రాల్చుకుని, దాని వేడికి కాలిపడిపోవడం ఎందుకు? అవి చచ్చిపోవడం ఎందుకు? అదే అంతుపట్టని సృష్టిధర్మం!

అందం చుట్టూ మగవాళ్ళు ప్రదక్షిణలాంటి సృష్టి ధర్మం! వెలుగు చుట్టూ పురుగులు తిరగడం సృష్టి ధర్మం. అవి కాలిపడిపోయి, చనిపోవడం కూడా సృష్టిధర్మం. కాని మగవానికి అలా కాదు! తిరగడం మాత్రం మగవాడి సృష్టి ధర్మం. చెడిపోవడం ఆడదాని ఖర్మం, దిస్ ఈజ్ ఫిలాసఫీ!'' అంటూ తీర్మానించుకున్నాక కొంచెం మనసు కుదుట పడింది. మరో సిగరెట్ వెలిగించి, అంతవరకూ నాలో వున్న గిల్టీ కాన్‌సెప్ట్‌తో పాటు పీల్చి వదిలేస్తున్నాను తృప్తిగా తాపీగా! ఇప్పుడెంతో స్వేచ్ఛగా వుంది నాకు.

చల్లగా వస్తున్న గాలి తెమ్మెర చెంపల్ని మెల్లగా స్పృశిస్తూ పోతుంటే అద్వైత ఆనందం మనసు నిండా పరుచుకుంది. అలా ఎంత సేపున్నానో ఏమోకాని, పసిపిల్లవాని ఏడుపు వినిపించి, కళ్ళు తెరచి చూశాను.

''అదిగో ఆ లైట్ చూడు... జో... జో... అదిగో జీప్ వస్తోంది చూడు. ఇదిగో అంకుల్‌ను చూడు... అరెరె ఓ..ఓ'' ఏడుస్తున్న పిల్లవాడిని సముదాయించాలని ప్రయత్నిస్తున్న తల్లి. వాడు మాత్రం వినేట్టు లేదు! ఏడుస్తూనే వున్నాడు.

ఆ తల్లీ బిడ్డను చూడగానే వసంత గుర్తుకు వచ్చింది నాకు. అంతే మళ్ళీ బుర్రలో ఆలోచనా పరంపరలు పని చేయడం ప్రారంభించాయి.

''వసంతకు మాత్రం ఇలా తన బిడ్డల్నిఆడించుకోవాలని వుండదా? అందులోని మాతృత్వ మాధుర్యాలను చవిచూడాలని వుండదా? ఆమె మనసు అందుకోసం తహతహలాడదా?''

నా కళ్ళ ముందు శోభనంనాటి వసంత గుర్తుకు వచ్చింది ''ఎంత అందం!''

ఆ రోజే చెప్పేశా! ''ఇంత అందాన్ని అప్పుడే అమ్మగా అయ్యి వేస్ట్ చేయవద్దు. కొంతకాలం మనకు బిడ్డలు వద్దు! శృంగార సామ్రాజ్యంలో తేలిఆడుదాం! ఈ అందాన్ని తనివితీరా అనుభవించనీ..'' అంటూ ప్రేమ ఉత్తరువు జారీ చేశాను.

అప్పుడు వసంత చాలా అల్లరి చేస్తుంది. చక్కిలిగింతలు పెట్టుంది. ఓరగా చూసి కన్నుగీటుతుంది. అప్పుడప్పుడూ అలుగుతూ. బెట్టుచేస్తుంది. మొత్తానికి నా టేస్టుకుతగిన బెస్ట్ — బెటర్ హాఫ్! అందుకే వసంత అంటే నాకెంతో ప్రేమ. ఆమె అధరాల మధుధారలలో పయ్యెద పయ్యాటల క్రీడలలో రెండు సంవత్సరాలు పండుటాకుల్లా రాలిపోయాయి. అదిగో అక్కడ ప్రారంభం అయింది— అసలు గొడవ.

''ఈ గొడ్రాలు రాబట్టే మన వంశం ఇట్లా అయింది. ఈ వంశం ఇక్కడితోటే చెల్లు...'' అంటూ బామ్మగారు ఆడిపోసుకోవడం ఆరంభించేశారు.

''పెళ్ళయి రెండు సంవత్సరాలైనా పిల్లా పీచు జాడే లేకపోవడమా?న ఇంటా వంటా లేదే!'' అంటూ వంత పాడసాగారు అమ్మగారు. నా చెల్లెళ్ళు కూడా వసంతను ఎగతాళి చేయసాగారు.

విషయం అర్థం చేసుకుని లాకవుట్ ఎత్తేసి సిన్సియర్‌గా కష్టపడసాగాము. ఒక వంశోద్ధారకుడిని ఉత్పత్తి చేయాలని వసంత కడుపు పండనందుకు విరసనగా రెండు సంవత్సరాలు పురేసుకున్నాయి. అయినా వసంత కడుపున ఏ సూచనలు కన్పించలేదు.

నాకూ వసంతపై అనుమానం రాసాగింది. కొంతదీసి గొడ్రాలేమో? ఇంతకు ముందులా నేను కూడా శృంగారంలో పాల్గొనలేకపోతున్నాను. బహుశా వసంత గొడ్రాలన్న ఆలోచననేమో?

వసంతను డాక్టర్ దగ్గిరకు తీసుకెళ్ళి టెస్ట్ చేయిద్దామనుకున్నాను. కాని పిచ్చి వసంత మరోలా

> అప్పుడప్పుడు వసంత చాలా అల్లరి చేస్తుంది. చక్కిలిగింతలు పెడ్తుంది. ఓరగా చూసి కన్నుగీటుతుంది. అప్పుడప్పుడూ అలుగుతూ బెట్టుచేస్తుంది. మొత్తానికి నా టేస్ట్‌కి తగిన బెస్ట్ — బెటర్ హాఫ్! అందుకే వసంత.

అనుకుంటే... అపార్థం చేసుకుంటే... భయపడిపోయాను. ఒక వేళ ఆమె వైపు నుంచే ప్రపోజల్ వస్తే తీసుకుపోదామని ఎదురు చూస్తున్నాను.

ఎందుకో కొద్ది రోజులు ఒంట్లో నలత అనిపిస్తే డాక్టర్ దగ్గరకు వచ్చాను. మాటల్లో మాటగా పిల్లలు లేరన్న విషయం చెప్పి మా ఆవిడను తీసుకువస్తాను— ఆమెకు తెలియకుండా పరీక్షించండి..'' అన్నాను.

''తప్పకుండా!'' అన్నాడు తల వూపుతూ మా ఫ్యామిలీ డాక్టర్ ''మరి మీరు కూడా ఒకసారి చెక్ చేయించుకుంటే మంచిది'' అన్నాడు.

''నాకు అలాంటి డౌట్ లేదు.నా పై నాకు పూర్తి నమ్మకం వుంది...'' అన్నాను నేను దృఢంగా.

''గుడ్!'' అని, నా కళ్ళలోకి సూటిగా చూస్తూ అన్నాడు. ''ఎందుకైనా మంచిది. ఒకసారి చెక్ చేయించుకుంటే...''

ఏం హిప్నటైజ్ చేశాడోగాని తలూపాను అప్పుడు కాని, నాకు తెలుసు ఫీజు దండగే అని. నాపై నాకు ఎటువంటి సందేహం లేదు. నేను హండ్రెడ్ పర్సెంట్ ఫెర్టిల్‌ను.

అందుకు దాఖలాలు కూడా చాలా వున్నాయి. వైజాగ్‌లో పని చేసేటప్పుడు ప్రక్కపోర్షన్ పారిజాతంకు లేక లేక పుట్టిన పిల్లవాడే అందుకు ఉదాహరణ.

పుట్టింటినుంచి వచ్చిన వసంతతో ''మీరు మా ప్రక్క పోర్షన్‌కు రావడం మాకు పండంటి బాబు కలగడం ఎంతో సంతోషంగా వుందండి...'' అంటూ బాబుని వసంత చేతుల్లో వుంచుతూ ఓరగా చూసి కన్నుగీటుతున్న పారిజాతం ఇంకా నాకు బాగానే గుర్తు.

అంతెందుకు, మూడేళ్ళ క్రిందట హైదరాబాద్‌లో జాబ్ చేసేటప్పుడు తారసపడిన శాంతికి మనశ్శాంతిని, దానితోపాటు బంగారపు బొమ్మలాంటి అమ్మాయిని దానం చేసింది ఎవరనుకున్నారు? ఆ అమ్మాయిలో నా పోలికలు కూడా వున్నాయట!

ఇక 'మోహిని' విషయం. అబ్బ మోహినిని తలచుకుంటేనే వళ్ళు మత్తుగా మూలుగుతుంది. ఆ రోజులే వేరు. నా పేరులో వున్న పాడి అక్షరాలకు కొత్త పేర్లు పెట్టేసింది. 'సెక్స్‌బ్రహ్మ'ను అని, 'శృంగార బ్రహ్మ' అని. మోహిని నడిచి వస్తున్నట్లు, ఎంతో తీయగా .

''సర్! సర్! కలల్లో తేలిపోతున్నాడులా వుంది. ఎంత పిలిచినా పలుకనేం...'' నర్స్ చేయి తట్టి పిలవడంతో ఈ లోకంలోకి వచ్చాను. ఇప్పుడుమీ నెంబరు! పదండి లోనికి'' అంది ఆమె ముందు నడుస్తూ.

చేతిలో సిగరెట్‌ను క్రింద పడేసి, ఆమెననుసరిస్తూ కన్సల్టింగ్ రూంలోకి అడుగు పెట్టాను.

''ప్లీజ్ టేక్ ది సీట్...'' అంటూ ఆప్యాయంగా పలుకరించాడు డాక్టర్. అతను మా ఫ్యామిలీ డాక్టర్.

''సిస్టర్ వీరి రిపోర్ట్స్ రడీనా?''

''యస్‌సర్!'' అంటూ నర్స్ ఒక కవర్‌లో జాగ్రత్తగా వుంచిన నా మెడికల్ రిపోర్ట్స్‌ను డాక్టర్‌కు అందించింది. వాటిని పరిశీలించి చూశాడు డాక్టర్ కొన్ని నిముషాల సేపు.

''మీకు...'' అని మొదలు పెట్టి ఆగిపోయాడు.



"సిస్టర్..." అంటూ నర్స్ వైపు చూశాడు డాక్టర్. డాక్టర్ భావాన్ని గమనించి వెలుపలకు వెళ్ళింది నర్స్.

ఎందుకోగాని ఒక్కసారి ఒళ్ళు జలదరించింది నాకు. డాక్టర్ వంకే చూస్తున్నాను పరీక్షగా.

"మీకు ఏ ప్రాబ్లం లేదు. మీరు సెక్స్‌లో ఇదివరటిలానే ఉత్సాహంగా పాల్గొనకలుగుతారు..." రెండు వాక్యాల్ని విడివిడిగా చెప్తూ నాలోని భావాల్ని చదవసాగాడు డాక్టర్. అది నేను పసిగట్టాను కూడా.

భయంగా చూస్తున్న నాకు కొంత ఉపశమనం కల్గింది. రిలాక్స్‌గా అయ్యాను.

"మీ పార్ట్‌నర్‌కు కూడా తృప్తినివ్వగలుగుతారు. కాని మీ వీర్యంలో ఫెర్టిల్ కణాలు చాలా తక్కువగా వున్నాయి. మీకు పిల్లలు కలిగే అవకాశం చాలా తక్కువ. అసలు కలుగకనే పోవచ్చు కూడా..." బాంబు పేల్చాడు డాక్టర్!

"ఓ.. డాక్టర్" తడబడ్డాను భయంతో 'నో' నేను పర్‌ఫెక్ట్లీ ఆల్ రైట్. మీరు పొరపడి వుంటారు. మీ రిపోర్టు తప్పు. మళ్ళీ చెక్ చేయండి" ఏమోషనల్‌గా అన్నాను. అది నిజం కా : దదు— కాదు అని నాకు నమ్మకం.

"బి కామ్ .. ˜ ు రిలాక్స్..." ఆప్యాయంగా భుజం తట్టాడు డాక్టర్.

"కాదు డాక్టర్! నాకు ఇంతకుముందే వేరే వాళ్ళతో పిల్లలు పుట్టారు కూడా..." అన్నాను నేను. ఆ క్షణంలో ఆ విషయం చెప్పచ్చో లేదో కూడా వూహించలేను నేను.

మరికొంత గేప్ ఇచ్చాక చెప్పాడు డాక్టర్ మీకు ఇంతకు ముందు పిల్లలు వుండవచ్చు. కాదనడంలేదు. మీకు గుర్తుండే వుంటుంది. మిమ్మల్ని నేను ఎన్నిసార్లు హెచ్చరించలేదు— చెడు తిరుగుళ్ళు తిరగవద్దని.ఎన్నిసార్లు సుఖవ్యాధులకు చికిత్స చేయలేదు నేను. పైగా త్రాగుడు. అంతేనా అంటే సిగరెట్‌పై సిగరెట్, చైన్ స్మోకింగ్... ఎంత మొత్తుకున్నా వినలేదు. ఇప్పుడు చెయ్యి దాటిపోయింది. ఇదిగో— ఇది సెమన్ ఎనాలిసిస్ రిపోర్టు... ఇందులో..."వివరించాడు డాక్టర్. అంతేకాదు, ఎక్స్‌రేను చూపించి ఇంకో రోగం లక్షణం వుందన్నాడు. బ్లడ్ టెస్టింగ్‌లో ఇంకేదో లోపం వుందన్నాడు. అన్నీ వివరిస్తుంటే తల తిరిగిపోయింది.

అయితే పిల్లలపై ఆశని తప్ప, మిగిలి వాటన్నింటినుంచి తీవ్రంగా ప్రయత్నిస్తే తప్పించుకోవచ్చుట. సరి చేసుకోవచ్చుట.

బరువైన తలతో, వికలమైన మనసుతో, చీకటి భవిష్యత్తుతో ఎటుపోవాలో తెలియక, చాలాసేపటి వరకు పార్కులో అలానే ఆలోచిస్తూ కూర్చుండిపోయాను.

సంతానప్రాప్తి లేదన్న విషయం రూఢీగా తెలుస్తూనే వుంది. అంతకన్నా ఈ వార్తని వసంతకుచెప్పాల్సి రావడమే భయంకరంగా వుంది. ఈ వార్త విని వసంత తట్టుకోగలదా? అపార్థం చేసుకోదా!?

శోభనంనాటి మాట గుర్తుకు వచ్చి బల్లెంలా పొడుచుకుంది. "అసలు విషయం మీకు అప్పటికే తెలుసు. అందుకే ఇప్పుడే పిల్లలు వద్దు అని నాటకం ఆడి, నా గొంతు కోశారు... " అంటూ వసంత మండిపడితేనూ? నా నుంచి దూరమైపోతేనూ?

"నో! ఇలాంటి పరిస్థితుల్లోనే తోడుకావాలి. వసంతకు ఈ విషయం చెప్పకూడదు..." అని నిర్ణయించుకుని ఇంటికి బయల్దేరాను.

"కాని ఇంతటి చేదు నిజాన్ని, భయంకర సత్యాన్ని, జీవితాంతం కల్సి వుండాల్సిన భార్యకు చెప్పకుండా వుండటం న్యాయమా? మోసం చేసినట్లు కాదా?" నాలో ఆలోచన రగులుతూనే వుంది.

నేననుకుంటున్నట్లుగానే నా కోసం ఎదురు చూస్తూ వుంది వసంత. "ఏమిటండీ. ఇంత ఆలస్యంగానే వచ్చేది? రండి రండి. మీకు ఓ తీయటి వార్త..." అంటూ వంటింట్లోకి లాక్కుపోయింది వసంత.

వసంతకు ఈ విషయం చెప్పాలా, వద్దా అన్న సందిగ్ధంలో పొంగుకు వస్తున్న దుఃఖాన్ని అణచి పెట్టడానికి సకల ప్రయత్నాలు చేస్తున్నాను. అది వసంత ఎక్కడ పసికడుతుందో అన్న భయం కూడా లేకపోలేదు

అనుకోకుండా వసంత నా పెదవులపై ముద్దు పెట్టుకుంది. "మీకో గుడ్ న్యూస్... నాకు మూడో నెల..." అంటూ సిగ్గుతో తన ముఖాన్ని నా గుండెల్లో దాచుకుంది.

క్షణం నివ్వెరపోయాను.."నిజంగా..."మూడు క్షణాలు, నా ప్రమేయం లేకుండా దొర్లిపోయాయి.



నాటకం

"మన పెళ్ళిగురించి మీ అన్నతో నిన్న మాట్లాడా రాధా" చెప్పాడు శీను.

"ఏమన్నాడేంటి" అడిగింది రాధ.

"సరేనన్నాడు"

"అబద్ధం, అలా ఎన్నటికీ అనడు"

"ఏం"

"అసలు నాకు అన్నే లేడుగా"

"థాంక్స్. రాధా అది తెలుసుకుందామనే ఇలా నాటకమాడా" చెప్పాడు శీను.

—ఎ.వెంకటేష్ (పాముదుర్తి)

సడన్‌గా నా కళ్ళలోకి చూస్తూ అడిగింది వసంత "మీరు నిజం కావాలని కోరుకుంటున్నారా? అబద్ధం కావాలని కోరుకుంటున్నారా?"

నేనెప్పుడూ ఊహించని ప్రశ్న. హృదయానికి సూటిగా తగిలిన బాణం! నా కళ్ళల్లో సుడులు తిరుగుతున్న నీళ్ళని ఆపడం నావల్ల కావడంలేదు. ఆమె ప్రశ్నకు ఏమని జవాబివ్వను?

*



తెలివి

శ్రీదేవి తండ్రి చనిపోవటంతో ఆమె కుటుంబానికి పెద్ద దిక్కుగా వుంటూ శ్రీదేవికి సెక్రటరీ పనులు చేసిపెడుతూ, ఆమెకు తను వుండే నివాసంలో చోటిచ్చాడట బోనీకపూర్.

శ్రీదేవి ప్రతి ఒక్కదానికి అతని మీదే ఆధారపడుతూ అతని వెంటే తిరుగాడేసరికి వాళ్ళిద్దరి మీద పుకార్లు గుప్పుమన్నాయిట.

దాంతో శ్రీదేవి తన మకాంను ఎప్పట్లానే హోటల్ సెంటార్‌కి మార్చేసిందట!

—సామర్ల

